# 17 నుండి భూభారతి సదస్సులు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 16 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

### రైతును రాజుగా చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/రాయపర్తి :** రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారంమండలంలోనిఊకల్ గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి, ఎర్ర కుంట తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులు కష్టపడి పండించిన పంట ను దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ ను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్, పాక్స్ సీఈఓ సోమి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణమా చార్యులు,గుగులోత్ శ్రీనివాస్, జినుగు రత్నాకర్ రెడ్డి,సూధుల నిఖిల్,రాంబాబు, హరినాథ్,యాదగిరి రెడ్డి,సదా శ్రీను,రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా సిబ్బందిపై చర్యలేవి?



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** మహిళ సంఘాల రుణాలకు చెందిన డబ్బులపై విచారణ జరిపించాలని సిద్దిపేట పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళ సంఘాలకు అందచేసిన రుణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కమిషనర్ అశ్రీత్ కుమార్‌కు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ వినతి పత్రం అందచేశారు. అత్తుఇమామ్ మాట్లాడుతూ మహిళ సంఘం సభ్యులను తొలగించి ఫోర్జరీకి పాల్పడిన మెప్మా సిబ్బంది సాయికృష్ణ, రమ్యలపై అధికారులు వెంటనే విచారణ జరిపించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అర్థికంగా ఎదగాటానికి సిఎం రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు పావులవడ్డికిఅందిస్తున్నారన్నారు.కాని కొందరు అధికారులు ప్రతిపక్ష పార్టీల మాటలు విని లక్షలాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. మహిళ సంఘాల రుణాలు కాజేసేందుకు యత్నించిన సాయికృష్ణ, రమ్యలపై వెనుక ఉన్న అసలు దోషులను బయట పెట్టాలన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్యాదరి మధు, గయాసోద్దీన్, సజ్జు, విజయ్. డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయికి ‘భూ భారతి’



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక భూ చట్టం భూభారతి ని సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు రెవెన్యూ అధికారులకు పిలు పు నిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. బుదవారం (నేడు) రెవెన్యూ అధికారులకు శిక్షణ రైతులకు తేది 17 నుంచి 30 వరకు మండలాల వారీగా అవగాహన సదస్సులు ఉంటాయన్నారు. నూతన భూ భారతి పోర్టల్ ను ఓపెన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన భూ చట్టం భూ భారతిని సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, అధికారులను ఆదేశించారు. భూ భారతి రైతుల సమస్యలు పరిష్కరించి భూముల వివాదాలు లేకుండా జిల్లాను తీర్చిదిద్దాలన్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ ,అధికారుల చుట్టూ తిరగకుండా ఉండేందుకు భూభారతిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా గ్రామ ,మండల జిల్లా స్థాయిలో రైతులు ప్రజలు లేవనెత్తె సందేహాలకు అర్థమయ్యే భాషల్లోని సమాదానాలు చెప్పి ,భూ సమస్యలకు పరిష్కారాలుచూపాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఈ అవగాహన కార్యక్రమాలకు విజయవంతం చేయాలన్నారు.

# రాజ్యాంగ విలువలు కాపాడుకుందాం..

### పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల,మండల అధ్యక్షుడు గూట్ల



**ప్రజాపక్షం/చిట్యాల:**దేశంలో బిజెపి రాజ్యాంగం పట్ల పన్నగం పండుతున్న కుట్రలకును తిప్పి కొట్టేందుకే, రాజ్యాంగ విలువలను కాపాడుకుంద మనీ ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు కాంగ్రెస్ రాష్ట్ర టిపీసిసి అధికార ప్రతినిధి గా దర్ల అశోక్ అన్నారు. సోమవారం రాత్రి చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇన్చార్జి గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధిగా దర్ల అశోక్, కాంగ్రెస్ మండలపార్టీఅధ్యక్షుడు గూట్ల తిరుపతి ముఖ్యఅతులుగా హాజరై గ్రామంలో పూర వీదులగుండా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొనగా గ్రామస్తులు,మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్, బాపు చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, బిజెపి దేశ ప్రధానికి నరేంద్ర మోడీ పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమంటున్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలు నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూశారని, ఇప్పుడు కూడా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ గుమ్మడి దంపతులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఏకు రవీందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం కుమారస్వామి, వచ్చినపర్తి మాజీ సర్పంచ్ కందికొండ పాపిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, కామీడీ రత్నాకర్ రెడ్డి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గ్రామాలలోని కాంగ్రెస్ నేతలు గోవిందుల భద్రయ్య, దుప్పటి రమేష్, కాంగ్రెస్ మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు ఏకు సుగుణ స్వామి, జిల్లా మండలం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని, ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ పథకాలను అర్హులకు అందించాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ, ఏఐటియుసి సంయుక్తసమావేశం వెలుగు శ్రావణ్ అధ్యక్షతన స్థానిక వీరభవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పోరేట్లకే అనుకూలంగా వ్యవహరిస్తోందని, వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేసి దేవంలో కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే మోడీ ప్రభుత్వంపై పోరాటం తప్పదని, పోరాటానికి సిద్ధం కావాలని అజయ్‌సారథిరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను అందించాలని కోరారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను అందించాలని కోరారు. మే 1న మేడే కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వేలాదిమంది కార్మికులు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి మేడేను ఘనంగా వాడవాడలా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, ఆబోతు అశోక్, ఎండి మహమూద్, వంకాలయపాటి చిరంజీవి, చీదిరాల జ్ఞానేశ్వర్, నాగెల్లి యాకమ్మ, మంద శంకర్, ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, మిరియాల మల్లికార్జున్, శ్యాంప్రసాద్ యాదవ్, కీసర ప్రవీణ్‌రెడ్డి, రమేష్‌సింగ్, శ్రీనివాస్, రాము, మేస్త్రి జానీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సభకు తరలిరండి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, గ్రామ గ్రామ నా పార్టీ సమావేశాలు నిర్వహించి, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల, జిజిఆర్‌పల్లి, చిన్న గురిజాల గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి, పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ నాయకులకు మండల పార్టీ ఆద్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్ల మన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో సాధించుకున్నామన్నారు. అదేవిదంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయిందని, మళ్లి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చొద్దు



### జిల్లా కలెక్టర్‌కు సిపిఎం వినతి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** సిపిఎం ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలు కూల్చొద్దని, పేదలకు పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న,ఆకుల రాజు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతవ రెండు సంవత్సరాల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లులేని పేదలందరూ కలెక్టర్ ఆఫీస్ వెనుక ప్రభుత్వ భూమిలో ఇండ్లు వేసుకుని జీవిస్తున్నారని వాస్తవంగా ఈ భూమి కొంతమంది రియల్టర్లు ఆక్రమించుకుని అమ్ముకోవడం కోసం ప్రయత్నిస్తుంటే సిపిఎం పేదలను సమీకరించి గుడిసెలు వేయించిందని అది గ్రహించినప్రభుత్వం దాన్ని సర్వేచేసి అది ప్రభుత్వ భూమి అని బోర్డుపెట్టిందని తెలిపారు. ఈ భూమిలో రెవిన్యూ, పోలీస్ మున్సిపల్ సిబ్బందితో గతంలో 21సార్లు కూల్చారని, దాంతో పేదలు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెలుకూల్చే ప్రయత్నాలుమానాలని,అర్హులందరికీ ఇందిరమ్మఇండ్లు ఇవ్వాలని, పేదలను గుర్తించి ఇంటి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను సిపిఎం బృందం కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సిపిఎం ప్రతినిధి బృందం కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ సభకు తరలాలి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్సీ రవీందర్రావు కోరారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరిగే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు వస్తాం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచిస్తున్నదని,మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి.. కేసిఆర్ ప్రభుత్వమే రావాలి.. అని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం జరుగుతది అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయని, భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, కేసిఆర్ తమ గ్రామంలో సభ నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రజలు స్వచ్ఛందంగా అంటున్నారని తెలిపారు. అందుకు మనస్ఫూర్తిగా సభ కోసం భూములు ఇచ్చిన రైతులకు బిఆర్ఎస్ పార్టీ తరఫున మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పిట్టలమహేందర్, మండల సీనియర్ నాయకులు యేల్తూరిస్వామి,తంగేడ మహేందర్, తంగేడ నగేష్, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్, మహిపాల్ రెడ్డి, జూపాక జడ్సన్, చదిరం నాగేశ్వర్, ప్రేమ్ సాగర్‌రావు ఉన్నారు.

## వర్గీకరణ చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ జీవో ఇచ్చిన సందర్భంగ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో కృతజ్ఞత సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో దళిత జనాభా దామాషా ప్రకారం ఎక్కువ సంఖ్యలో ఉన్న మాదిగల అభ్యర్థన మేరకు ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ చేపట్టి మాదిగ జాతికి ఉప కులాలకు న్యాయం చేసిన సందర్భంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. గత ముప్పై ఏండ్లుగ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగ అనేక ఉద్యమాలు పోరాటాలు, బలిదానాలు చేస్తు గత ప్రభుత్వాలపై ఎంత్త ఒత్తిడి తెచ్చిన ఎలాంటి ఫలితం లేకుండ పోయింది. దళిత బిడ్డలు ప్రాణత్యాగాలు చేసుకున్న కాలంలో గత ప్రభుత్వాలు ప్రత్యేకంగ చూస్తు నిమ్మకు నిరెత్తిన విధంగ, బెల్లం కొట్టిన రాయిల చూసిన దీనమైన ఘటనలు చాలా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రలో , తెలంగాణ రాష్ట్రాలో గత పాలకులు పార్టీలు, ప్రభుత్వాలు అధికారం చేపట్టడం కోసం దళిత బిడ్డలను మాయమాటలతో, ఎన్నో వాగ్దానాలతో మసిపూసి మారేడుకాయలను చేసి మా అతివిలువైన ఓట్లను దండుకుని గద్దెనెక్కి అనంతరం దళితులకు మొండిచేయి చూపించి నట్టేట ముంచి నరకం చూపించారు. ఇక నైన మా బ్రతుకులు మారుతాయని ఎన్నో ఏండ్లుగ కలలుకంటు మా తరం జీవితాలలో, రాబోయే తరాల జీవితాల్లో ఆర్థిక రంగంలో, రాజకీయ రంగంలో, విద్యా రంగంలో, వ్యాపార రంగంలో, ఉద్యోగ రంగంలలో పురోగతి సాధించి మా జీవితాలలో వెలుగులు నిండుతాయని, ఆత్మ గౌరవంతో బ్రతుకుతామని ఆశలెన్ని పెట్టుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 16 నెలలోనే దళితులు 30 ఏండ్లుగ చేస్తున్న పోరాటాన్ని వారి నిస్వార్థపర త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధప్రాతిపాదికన ఎస్సీ వర్గీకరణ చేపట్టి దళితులకు వంద శాతం న్యాయం చేశారని, ఎస్సీ వర్గీకరణ చేసిన శుభ సందర్భంగ దళితులు జీవితంతం ముఖ్యమంత్రికి ఋణపడి ఉంటామని ఆయన అన్నారు. మాజి ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, మాజి వార్డ్ సభ్యులు ఈదునూరి దిలీప్, మాజి ఎంపిటిసి మచ్చ వీరన్న, కాంగ్రెస్ పార్టీ బి.సి. నాయకులు కృష్ణంరాజు, మండల నాయకులు ఇటుకాల సంజీవయ్య, ఈదునూరి రమేష్, ప్రవీణ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం అభినందనీయం



**ప్రజాపక్షం/మరిపెడ:** వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందని చలివేద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో జల వికాససంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కుమార్తె గుండగాని పూజిత జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ప్రయానికులు, బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లని త్రాగునీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.జన వికాససంస్థ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందన్నారు. సహ కోఆర్డినేటర్ జుజ్జూరి వాణి, డోనికేన ఉపేంద్ర, గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చడానికి అందుబాటులో ఉంటాం

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** హనుమకొండ,రాంనగర్ లోని కొండా దంపతుల నివాసంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసనిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలు అవసరార్థులు పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కొండా మురళీధర్‌రావు అధికారులను ఆదేశించారు. కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని, ఏ సమస్యలున్నా సంప్రదించవచ్చునని కార్యకర్తలకు, నాయకులకు ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు వారికి భరోసానిచ్చారు.

## పేదల్లో సంతోషం నింపుతున్న సన్నబియ్యం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో పేద,మద్యతరగతి కుటుంబాల్లో సంతోషం నింపడమే కాకుండా సన్నబియ్యం తమ కడుపులు నింపుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సన్నబియ్యం పంపిణీపై ఓ పేద మహిళ తన మాటల్లో సంతోషాన్ని వ్యక్తం చేసింది. కాళేశ్వరం గ్రామానికి చెందిన కోల లక్ష్మి అనే నిరుపేద మహిళ కుటుంబం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో రేషన్ షాపుకు వెళ్ళి సన్నబియ్యం తెచ్చుకొని వండుకొని తినడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 9 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని అనంతరం ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఆ సరుకులను నిలిపివేసిందని ఆమె తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తుందని 200 వందల యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఒక్కో కుటుంబానికి పది లక్షల వరకు ఉచిత వైద్యం, 500 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు క్యాంటీన్లు ఈ విధంగా పేదవారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ పెద్దోళ్ళు తినే సన్నబియ్యం పేదోళ్ళకు పంపిణీ చేస్తున్న రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సిఎం రేవంత్ రెడ్డికి మా పేద కుటుంబాలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాయని కోల లక్ష్మి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# గజ్వేల్ లో... రాజ్యమేలుతున్న మట్టి మాఫియా

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ లో... అవినీతి అక్రమాలు, నిత్యకృత్యం కాగా, కాంగ్రెస్ నేతల అండతో మట్టి మాఫియా రాజ్యమేలుతోందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. మంగళవారం వర్గల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డితో కలిసి హాజరై ఆయన ప్రసంగించారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాం గుప్త రాజుల కాలాన్ని గుర్తు చేయగా, అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నట్లు గుర్తు చేశారు. వర్గల్ శివారులో పరిశ్రమల ఏర్పాటు కోసం గత ప్రభుత్వం 1100 ల ఎకరాలను కేటాయించగా, గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నట్లు తెలిపారు. అయితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలను ప్రజల ముందుకు తెస్తున్నట్లు ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్య పెట్టడం, మోసగించడం, హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నైంజ కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో వీటిని ప్రయోగించి గద్దెనెక్కినట్లు ఆరోపించారు. అలాగే గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ పార్టీ నేతలను గత అసెంబ్లీ హామీలు గుర్తుచేస్తూ నిలదీయాలని, సీఎం రేవంత్ రెడ్డి అవినీతి, దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న వరంగల్ రజతోత్సవ సభ ప్రతిష్టాత్మకం కాగా, భారీగా తరలి వెళ్లి కేసిఆర్ గౌరవాన్ని ఇనుమడింపచేద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పోచయ్య, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవగనిక నాగరాజు, రైసస మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు మురళి గౌడ్, ఎస్సీ సెల్ బాధ్యులు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ దేవత కు బోనాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బేతాళ స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు పోచమ్మ దేవతకు మంగళవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులు బోనాలతో గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల నడుమ ఆటపాటలతో, గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు మండల పరిధి నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్ (39) బిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 12న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. పాపన్నపేట గ్రామ శివారులోని స్నానం చేసేందుకు సాలం చెరువు వద్దకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. మంగళవారం సాలం చెరువు వైపు వెళ్లిన స్థానికులకు చెరువులు మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. గోపాల్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి... రజతోత్సవ సభ ప్రతిష్టాత్మకం

ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్ : బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ ప్రస్థానంలో వరంగల్ సభ అత్యంత ప్రతిష్టాత్మకమని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్, గజ్వేల్ లలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గులాబీ పార్టీ అధినేత కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా బిఆర్ఎస్ జండా రెపరెపలాడుతుండగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా రజతోత్సవ సభకు తరలి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడెం కృష్ణారెడ్డి, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.ముఖ్యంగా తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలను ఏకం చేసి సమైక్యపాలకుల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కెసిఆర్ చరితను ఎవరూ కాదనలేని సత్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వందలాది పథకాలకు రూపకల్పన చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు తెలిపారు.

## ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్ లో... నెంటూర్ విద్యార్థులు ప్రతిభ




**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఈ అబ్యాస్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి గ్లోబల్ ఒలంపియాడ్ ఐఐటి పోటీ పరీక్షల్లో వర్గల్ మండలం నెంటూర్ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ చాటారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు 20 అవార్డులను సాధించగా, మొదటి బహుమతి 8 మంది విద్యార్థులు, రెండవ బహుమతి 7 మంది, మూడవ బహుమతి 5 మంది విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. హైదరాబాదు లోని భారతీయ విద్య భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ ఫణి పవన్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దేవి దయాకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈ అవార్డులను సాధించడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థుల ఉన్నతికై సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ హత్నూర:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రైతులను కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కాసాల హత్నూర మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతోపాటు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు వడ్లు తరలించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కేంద్రాలలో లబిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పర్వీన్ షేక్, మండల స్పెషల్ ఆఫీసర్, స్వప్న, ఎంపిడివో శంకర్, మాజీ గ్రంథాలయ చైర్మేన్ చంద్ర గౌడ్ పిఎసిఎస్ చైర్మన్లు దుర్గా రెడ్డి, దామోదర్ రెడ్డి , మాజీ ఎంపీపీ నర్సింలు నాయకులు పుల్లయ్య గారి రాంచంద్రారెడ్డి ,బైసాని వెంకటేశం,గుప్తా, నర్సింహారెడ్డి, డైరెక్టర్ రావుల కోరి వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ కిషోర్, పటేల్ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ ,దూడి పోచయ్య, అర్జున్ ,శంకర్, రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ బిల్లులు త్వరితగతిన మంజూరు చేయండి

పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ



**ప్రజాపక్షం/గజ్వేల్:** జిల్లా ఆసుపత్రి గజ్వేల్ లో ఆసుపత్రి సూపరింటెంట్ అన్నపూర్ణను మంగళవారం పిఆర్టియు నాయకులతో కలిసి ఉపాధ్యాయ, ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులు త్వరితగతిన పరిశీలన పూర్తి చేసి పంపించాలని ప్రాతినిధ్యం చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అన్నపూర్ణ, అడిషనల్ డైరెక్టర్ జయశ్రీతో ఉపాధ్యాయుల మెడికల్ రియాంబర్స్ మెంట్ సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు. సూపరిండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యోగులకు ఏ ఇబ్బందులు లేకుండా త్వరితగతిన బిల్లులు మంజూరు చేసి పంపిస్తామని, ఎవరికి ఇబ్బంది కలగకుండా చూస్తామని స్పందించారు. అనంతరం సూపరిండెంట్ గా బాధ్యతలు చేపట్టిన అన్నపూర్ణ, అడిషనల్ డైరెక్టర్ జయశ్రీ తదితరులకు పిఆర్టియు నూతన డైరీ అందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తీగుళ్ల లింగం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జానకిరామ్ రెడ్డి, ఊడెం వేమారెడ్డి, కుకునూరు శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బ వెంకటేష్, రాయపోల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గజవాడలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని గజవాడ గ్రామలో ఉరు చివరలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్పర్ ఉన్నందువలన చుట్టు పక్కల కంచ లేకుండా ఉన్నందువలన చిన్న పిల్లలు మూగజీవులు ప్రమాదాలు జరిగే అవకాలు ఉన్నాయని అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్పర్ కంచ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు .

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నాడు గ్రాడ్యుయేషన్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు చదువుతో పాటు ఆటలతో పాటు పోషకాహారం అందించి పాఠశాలలో చేర్పించే వరకు అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులను తీర్చిదిద్దుతాయన్నారు. ఇంద్రారెడ్డి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించి పిల్లలకు గ్రాడ్యుయేషన్ దరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు సునంద ,అరుణ, నాగరేఖ, సరిత ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ చిన్నారులు ,అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదు

- సెంట్రల్ కమిటీ మెంబర్ మిట్లపల్లి రాజేశ్వర్

**ప్రజాపక్షం/ హత్నూర:** రానున్న స్థానిక ఎన్నికలోని ఏ పార్టీతో పొత్తు పెట్టుకో కుండా ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ మిట్లపల్లి రాజేశ్వర్ అన్నారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జడ్పీటసీ ,ఎంపిటీసీలు, సర్పంచులు కౌన్సిలర్లు తమ పార్టీ నుండి బరిలోకి దింపాలని ఆయన సూచించారు. ఎవరైనా పార్టీ పోటీ చేయాలనుకుంటే ఆన్లైన్లో క్యూర్ ఆప్లై చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలని ఫాక్స్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు,ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణలు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వడ్లూర్,గూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పులి సంతోష్ గౌడ్,అన్నాడి రవిందర్ రెడ్డి,నరేష్ బాబు, గూడెల్లి లక్ష్మ ణ్,మచ్చ కుమార్,మాజీ ఏఎంసీ చైర్మెన్ దేవ శ్రీనివాస్ రెడ్డి,కాసాని నర్సయ్య,రాసూరి మల్లికార్జున్,పులి రమే ష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సు ఢీ వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన సీతల వెంకటేశం, సుమలత దంపతులు బైక్‌పై శివ్వంపేట మండలం దొంతి గ్రామ శివారులో ప్రధానరహదారిపై ఎదురుగా బస్సు, బైక్ ఢీ కొనడంతో వెంకటేశం అక్కడికక్కడే మృతిచెందగా, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలి

* సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భవన నిర్మాణకార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామికభవన్‌లో ఈనెల 21, 22న తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర 4న మహాసభల వాల్ పోస్టర్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మ ణ్‌తో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యల నిలయంగా మారిందన్నారు. కార్మిక హక్కుల పరిరక్ష ణ ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వటం లేదని, ఆన్‌లైన్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్న పరిష్కరించటంలో లెబర్ డిపార్టుమెంట్ వైపల్యం చెందిందన్నారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరిట కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజున తరబడి లేబర్ కార్యాలయం చుట్టు తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఇబ్బందిగా మారిన థంబ్ విధానాన్ని రద్దు చేసి కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 21, 22 తేదీల్లో శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే అశోక్, జిల్లా ప్రధానకార్యదర్శి శివలింగు కృష్ణ, జిల్లా అధ్యక్షులు బెక్కంటిసంపత్, ఏఐటియుసి జిల్లా నాయకులు కర్నాల చంద్రం, పిట్ల మల్లేశం,తవుసుపల్లి బిక్షపతి, సురేందర్, తిరుపతి, మల్లేశం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలకు చేయాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో ఉన్న ప్రాథమిక మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 34 సంఘాలకు ఎన్నికలకు నిర్వహించవలసి ఉందాన్నరు. అందులో 11 మత్స్య పారిశ్రామిక సంఘాల కు బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయని మిగిలిన 23 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల హ్యాండ్ రైజింగ్ ద్వారా అద్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు కొరకు రెవెన్యూ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు. విద్యుత్, ఫర్నిచర్, మౌళిక వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్నికల కోసం ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేయాలని వారికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని కో పరేటివ్, అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఏవైనా సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు ఉంటే గుర్తించి పోలీసు సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. సహాకార శాఖ పోలీసు , రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలను పూర్తి చేయాలన్నారు.ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహాకార సంఘల ఎన్నికలను పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల నోటీపికేషన్ విడుదల అయ్యేవరకు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి అదనపు ఎస్పీ సంజీవ్‌రావు, జిల్లా మత్యశాఖాధికారి ఆర్ఎల్ మధుసూదన్, డి.పి.ఓ సాయిబాబా , డిసిఓ కిరణ్‌కుమార్, ఆర్‌డిఓ లు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం నాడు టీజీఐఐసి నిర్మలా జగ్గారెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాని విక్రయించాలని,ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. 17 శాతం తాలు ,తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.. ప్రభుత్వం గ్రేట్ వన్ క్వింటాలుకు రూ. 2320/లు కామన్ గ్రేడ్ ధర క్వింటాలుకు రూ.2300లు, పొందాలన్నారు. ప్రభుత్వం సన్న రకం వరి దాన్యానికి రూ. 500లు బోనస్ కల్పించిందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొంది ఆర్థికంగా లాభ పడాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు మోసం చేయకుండా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని రైతులను కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు గురి చేయకుండా దాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తహసీల్దార్ అశోక్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏఓ గణేష్, ఆత్మకమిటీ చైర్మన్ వై ప్రభు, సోసైటీ చైర్మన్‌లు పవన్‌కుమార్, రాజు సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి ,సోసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ లు నరసింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీదర్ రెడ్డి, మల్లేశం మల్లాగౌడ్, రాంచంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ,అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు ,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ, ఇండ్లు కేటాయించాలని జిల్లాలో వేసవిలో త్రాగునీటీ ఇబ్బంది ఎత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హత గల పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఈ నెల 18 నుంచి 21 లబ్దిదారులను గుర్తించాలన్నారు. స్థానిక ఇందిరమ్మ, కమిటీ సభ్యులు గ్రామా మండల ప్రత్యేక అధికారుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు చేసిన గ్రామాలు కాకుండా జిల్లా వ్యాప్తంగా లబ్దిదారుల గుర్తింపు కావాలని తెలిపారు. ఈ నెల 17 నుంచి లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్న లిస్టును అధికారులకు అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారిని గుర్తించాలన్నారు. లబ్దిదారుల లిస్టును మే 2 తారీఖున డిస్ప్లే చేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు 20 శాతం అదనంగా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం కేటాయించిందన్నారు. వేసవిలో తాగునీటి అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, పిడి హౌసింవ చలపతి రావు , అడిషనల్ డిఆర్‌డిఓ బాలరాజు ఎంపిడిఓలు ,మున్సిపల్ కమిషనర్లు సంబందిత అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** నిరుపేదలకు వరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అని పటాన్‌చెరులో 272 చెక్కులు పంపిణిచేసిన సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణాలు డివిజన్ల, పరిధిలోని 272 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల 72 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సింధు, ఆదర్స్ రెడ్డి, పుష్ప నగేష్, జిల్లా పరిషత్, మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ జడ్పీటసీలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, వెంకట్ రెడ్డి, షేక్ హుస్సేన్ ఆయా మండలాల తహసీల్దార్లు నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యేపై రాజద్రోహం కేసు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక కొత్త ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని తొగుట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తొగుట పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి వివాదస్పద వ్యాఖ్యలకు అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేసి, భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే వివాదస్పద వ్యాఖ్యల మూలంగా దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే వైఖరిపై చర్చ జరుగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి, ఆయా పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

## గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బంది

**ప్రజాపక్షం/కొండపాక:** నెలలు నిండని గర్భిణీకి 108 అంబులెన్స్ సిబ్బంది సుఖ ప్రసవం చేసి తల్లి బిడ్డలను ప్రాణాపాయస్థితి నుంచి కాపాడిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో మంగళవారం జరిగింది. వివరాలలోకి వెళ్తే తిమ్మారెడ్డిపల్లి శివారులో ఓ ఫామ్ హౌస్‌లో ఒడిస్సాకు చెందిన త్రివేణి అనే గర్భిణీకి పురిటి నొప్పులు వచ్చాయి.ఈ విషయాన్ని ఆమె భర్త సురేందర్ 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చాడు.దాంతో అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్‌లు చేరుకొని పరిస్థితిని గమనించి అంబులెన్స్‌లో తీసుకువచ్చే పరిస్థితులు లేకపోవడంతో, పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అక్కడే ఉండి ఆమెకు సుఖ ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది.నెలలు నిండకుండా ఉండడంతో పుట్టిన బిడ్డ తక్కువ బరువు ఉండడం ఎటువంటి చలనం లేకపోవడంతో పరిస్థితిని 108 ప్రధాన కార్యాలయం వైద్యుడు పార్థసారధికి సిబ్బంది సమాచారం అందించగా ఆయన సలహా సూచనలతో పుట్టిన బిడ్డకు సిపిఆర్ చేసి చలనం తెచ్చారు.వెంటనే తల్లి బిడ్డలను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తల్లికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.తక్కువ బరువుతో పుట్టిన బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని అబ్జర్వేషన్లో ఉంచుతున్నట్లు డాక్టర్లు పేర్కొన్నారని తెలిపారు.సమయానికి వచ్చి తల్లి బిడ్డలను ప్రథమ ప్రాథమిక చికిత్స అందించిన సిబ్బందిని వారి బంధువులు అభినందించారు.